విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 09 మే 2024 8 పేజీలు

# పల్లె ఓటర్ల మద్దతు ఎవరికో..?

- పశ్చిమ ప్రాంతంపైనే టీడీపీ, వైసీపీ దృష్టి
- అందుకే అంతా పల్లెబాట పట్టిన అభ్యర్థులు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- మెజార్టీ స్థానాలు తమవే అంటున్న టీడీపీ
- జిల్లాలో జోరుగా వైసీపీ టీడీపీ ప్రచార పర్వం
- మరోపక్క ఓటుకు డబ్బు, మద్యం పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల ప్రచార ఘట్టం తారాస్థాయికి చేరింది. మరో నాలుగు రోజుల్లో ఎన్నికల ప్రచారం ముగియనుంది. దీంతో ప్రధాన పార్టీలు వైకాపా, టీడీపీ, పల్లె ఓటర్లపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పల్లె ఓటర్లే న్యాయ నిర్ణేతలుగా నిలవబోతున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 16 లక్షల ఓట్లు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. గత 2014, 2019 సార్వత్రిక ఎన్నికలను గమనిస్తే పల్లెల్లోనే ఓటింగ్‌శాతం ఎక్కువగా నమోదవుతుంది. సుమారు పల్లెల్లో 85 నుంచి 90 శాతం వరకు నమోదు అవుతుండగా పట్టణాల్లో 70 నుంచి 75 శాతం ఓటింగ్ నమోదవుతుంది. దీంతో పోటీలో ఉన్న అభ్యర్థులు పల్లె ఓట్లపైనే దృష్టి సారించారు. ఒంగోలు నగరం, మార్కాపురం పట్టణం, దర్శి, కనిగిరి పట్టణాలు మినహాయిస్తే మిగిలిన అందరూ గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ ప్రచారం నిర్వహించడం విశేషం. గత ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 4 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా 8 నియోజకవర్గాల్లో వైకాపా అభ్యర్థులు విజయం సాధించారు. 2019లో రాష్ట్రం మొత్తం జగన్ గాలి వీచింది. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 151 నియోజకవర్గాల్లో వైకాపా ప్రభంజనం సృష్టించింది. అప్పటిలో అధికారంలో ఉన్న తెలుగుదేశం కేవలం 23 స్థానాలకే పరిమితం అయ్యింది. జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకుంది. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఇప్పుడు అధికార పార్టీపై అసంతృప్తి ఎక్కువగానే కన్పిస్తుంది. ప్రతిపక్షం తెలుగుదేశం, జనసేన, బీజేపీ, కూటమిగా ఏర్పడి మ్యానిఫెస్టోలో

మిగతా 2 లో ...

# చంద్రబాబుతోనే సంక్షేమం

- మళ్లీ జగన్ వస్తే దోపిడీ రాజ్యంగా రాష్ట్రం
- మాటలు కాదు అభివృద్ధి చేసి చూపిస్తాం
- ఆదరించండి వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట, దామచర్ల
- కొత్తపట్నం మండలంలో చుడిగాలి పర్యటన

2లో

రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా పేదలకు సంక్షేమం చేకూరాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బుధవారం కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల, మన్నూరు, రాజుపాలెం, గమళ్లపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువతీ యువకులు కార్మికులు, కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.

– విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు

# నిష్పక్షపాతంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : నిష్పక్షపాతంగా నిబద్ధతతో నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ వాహన తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ సిబ్బందిని ఎస్ఎస్టీ బృందాలను ఆదేశించారు. బాపట్ల, గుంటూరు జిల్లాల సరిహద్దుల్లో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చుండూరుపల్లి చెక్ పోస్టును అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, వాహన తనిఖీలను పరిశీలించి, పలు సూచనలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేయడానికి వివిధ పార్టీల అభ్యర్థులు నగదు,మద్యం,ఇతర వస్తువులను వినియోగించే అవకాశం ఉందన్నారు.వాటిని అక్రమంగా రవాణా నిర్వహించేందుకు కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు. దానికి అనుగుణంగానే చెక్ పోస్ట్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు సరైన పత్రాలు లేకుండా రూ.50,000 కంటే ఎక్కువ నగదు, పరిమితికి మించి ఇతర వస్తువులు తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. చెక్ పోస్ట్ విధుల్లో పోలీస్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు.

# బాపట్లలో ఫ్యాన్‌కు ఎదురుగాలి ?

- వైసీపీ వీడుతున్న పలువురు ముఖ్య నేతలు
- కొంపముంచుతున్న ఏకపక్ష నిర్ణయాలు
- నేడు గుండ్రెడ్డి శివ భారీ ర్యాలీ
- డైలమాలో..వైసీపీ

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీకి కంచుకోటగా ఉన్న బాపట్ల నియోజకవర్గంలో ఫ్యానుకు ఎదురుగాలి వీస్తుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పలువురు ముఖ్యనేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. ఎన్నికల వేళ ప్రతి ఓటు అతికీలకం కావటంతో ఓటరను దగ్గరకు తీసుకోవటం మాని బెదింపు దొరణితో వైసీపీలోని పలువురు నేతలు ప్రవర్తించటం పార్టీ మార్పుకు ప్రధానంగా కనిపిస్తుంది. వైసీపీలో ఎన్నికలు చేయగల సమర్థత కల్గిన నేతలు ఒక్కొకరు చేజారుతున్నారు. కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉండటంతో వైసీపీని వీడుతున్న వారి సంఖ్యలో రోజురోజుకు గణనీయంగా మారింది. మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, నరాలశెట్టి ప్రకాష్, పలువురు మాజీ కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు ఇప్పటికే టీడీపీలో చేరారు. తాజాగా ప్రముఖ వ్యాపారవేత్త గుండ్రెడ్డి శివ టీడీపీలో చేరటం బాపట్లలో ఫ్యానుకు ఎదురుగాలి తప్పటం లేదు.

– గత ఐదేళ్ల పాటు వైసీపీని వైసీపీ అభ్యర్థి కోన రఘుపతిని సీఎం జగన్‌ను దూషించిన వారికే పార్టీలో పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీ కోసం కష్టపడుతున్న వారిని స్వంత డబ్బులు ఖర్చు చేసే వారిని సైతం మీది ఏముందిలే అనే విధంగా మాట్లాడుతున్నారని అందుకే వైసీపీలో ఇమడలేక టీడీపీలోకి చేరుతున్నట్లు పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కేవలం కొంతమంది చెప్పు చేతల్లోనే కోన రఘుపతి ఉంటున్నారని మిగిలిన ఎవరిని కూడా కలవలేని పరిస్థితి వైసీపీలో ఉందనే వాదన బలంగా వినపడుతుంది.

– వైసీపీ నేత కన్నా మామిడయ్య తప్ప మరోక నాయకుడికి కోన రఘుపతి వద్ద ప్రవేశం ఉండదనే భావన పలువురు నుంచి వ్యక్తం అవుతుంది. ప్రముఖ వ్యాపారవేత్త గుండ్రెడ్డి శివ వైసీపీని వీడి టీడీపీ తీర్థ పుచ్చుకోవటం వైసీపీ నేతలను కలవరపాటుకు గురి చేస్తుంది. బాపట్ల నియోజకవర్గంలో గుండ్రెడ్డి శివకు సొంత ఇమేజ్ ఉంది. రెండు దశాబ్దాలు పైనా నియోజకవర్గంలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ రాజకీయంగా ప్రజలకు సుపరిచితులుగా మారారు. యాజలి సర్పంచ్‌గా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. పార్టీ ఏదైనా పైసా ఆశించకుండా ఖర్చు చేసే గుండ్రెడ్డి శివను కోన రఘుపతి విస్మరించటం జీర్ణించుకోలేకపోయారు. దీంతో అతని అనుచరులతో టీడీపీలోకి వెళుతున్నారు. గురువారం శివ స్వంత గ్రామం యాజలి నుంచి భారీ ర్యాలీతో చేరికలకు ఏర్పాట్లు చేశారు. వైసీపీ నుంచి టీడీపీ చేరికలతో రోజురోజుకు బాపట్లలో టీడీపీ బలం పుంజుకుంటుంది.

# ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్

**విశాలాంధ్ర-ఒంగోలు :** ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు, సమగ్ర పర్యవేక్షణ ఎంతో కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. బుధవారం ఆయన ప్రకాశం భవనం నుంచి అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, ఏ.ఆర్.ఓ.లు. ఎం.పి.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక పరిస్థితులు, పోలింగ్ కేంద్రాల్లో మౌలికసౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి వసతులు తదితర అంశాలపై ఆయన ఆరాతీసి అధికారులకు పలు సూచనలు. ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించేలా బారికేడ్లు, లైటింగ్ మైక్ సిస్టమ్, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయపడేలా హెల్ప్ డెస్క్, వైద్య శిబిరము, తాగునీరు, వాహనాలకు పార్కింగ్ సదుపాయము విషయాలలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ రోజు అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటున్నందున పోలింగ్‌కు ముందురోజే " సిబ్బంది చేరుకుంటారు. కాబట్టి వారి వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి తగిన వసతి మరియు ఆహార సదుపాయాలు కల్పించడంపై మరింత దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉన్నామనే భరోసాను స్థానిక బి.ఎల్.ఓ. కల్పించాలని కలెక్టర్ చెప్పారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇటుకలు, కర్రలు, భవన నిర్మాణాలకు వినియోగించే ఎలాంటి సామగ్రి లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. 10 మరియు 11వ తేదీలలో పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేయడానికి జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని బి.ఎల్.ఓ.లు ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రం, పరిసరాలు మొత్తం కవర్ అయ్యేలా సి.సి.టి.వి.లు ఏర్పాటు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఎన్నికల ప్రచారం పూర్తయిన తరువాత స్థానికేతరులెవరూ ఆయా ప్రాంతాలలో ఉండకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పనిచేసే సిబ్బంది అందరితో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సంక్షేమం

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా పేదలకు సంక్షేమం చేకూరాలన్నా చంద్రబాబుతోనే సాధ్య మవుతుందని టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొత్తపట్నం మండలంలోని ఈత ముక్కల, మన్నూరు, రాజుపాలెం, గమళ్లపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం గడిచిన ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకోక పరిశ్రమలు రాక చదువుకున్న యువతీ యువకులు కార్మికులు, కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా దేశంలో ఏ రాష్ట్రం అయినా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ అన్నారు. విభజన చట్టంలో హామీలను సాధిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదని తెలిపారు. మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రంలో అరాచకం, అవినీతి, అక్రమాలు, దోపిడి రౌడీ రాజ్యంగా మారుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ నాయకుడని, ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదు ఇంతటి అభివృద్ధి జరిగిందంటే చంద్రబాబే నన్నారు. అలాంటి నాయకత్వానికి ప్రజలు మద్దతివ్వాలని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టిన స్కీమ్స్‌ను ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థులను ఆదరించాలని కోరారు. వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేశారు. ఈ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఎక్కడికక్కడ వేలాది మంది నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. మాగుంట, దామచర్లకు నుదిట తిలకం దిద్ది హారతులు పట్టారు.

**మాగుంట ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు**

మరోపక్క వైకాపా నుంచి వందలాది మంది కుటుంబాలు తెలుగుదేశంలో చేరుతున్నారు. బుధవారం మాగుంట కార్యాలయంలో శింగ రాయకొండ సోమరాజుపల్లికి చెందిన 40 కుటుంబాలు మాగుంట శ్రీనివాసరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అదే విధంగా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన మరో 15 కుటుంబాలను మాగుంట టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మ్యానిపెస్టోను చూసి ఆయన విజన్‌ను నమ్మి వందలాది మంది వైకాపాను వీడి టీడీపీలో చేరుతున్నారని ఇది శుభపరిణామమని అన్నారు. ఇక జగన్మోహన్‌రెడ్డి మాయమాటలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజ లందరూ ఓటింగ్‌లో పాల్గొని కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పల్లె ఓటర్ల మద్దతు ఎవరికో..?

(మొదటిపేజీ తరువాయి)

అలివికాని హామీలను ప్రకటించింది. మొత్తం మీద ఓటర్లలో 2019లో ఉన్న నిర్ణయాధికారం ప్రస్తుతం కన్పించడం లేదు. ఇరు పార్టీలకు సమాన బలం కన్పిస్తుంది. ఈసారి ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతుందన్న అనుమానాలు అందరిలోను నెలకొన్నాయి. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన దర్శి నుంచి యర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం ఈ ఐదు నియోజకవర్గాల్లో వైకాపాకు బలం ఉంది. ఎంపీ అభ్యర్థి గెలుపును కూడా ఈ ఐదు నియోజకవర్గాలే శాసిస్తాయి. గత 2019 ఎన్నికల్లో ఈ ఐదు నియోజకవర్గాల్లో వైకాపాకు చెందిన అభ్యర్థులే విజయం సాధించారు. 2024 ప్రస్తుత ఎన్నికలు మాత్రం దానికి భిన్నంగా కన్పిస్తుంది. దర్శిలో తెలుగుదేశం, వైకాపా పోటా పోటీగా బలప్రదర్శన చేస్తున్నారు. కొంతమేరకు వైకాపాకే గెలుపు ఎడ్జ్ ఉన్నట్లు ప్రస్తుతం కన్పిస్తుంది. ఇక ఐదు రోజుల సమయం ఉంది. ఈ ఐదు రోజుల్లో పరిస్థితులు ఎవరు ఎటువైపు మరుల్చుకుంటారో డబ్బు, మద్యం, ఎన్నికలను తమ వైపు మలుచు కునేదానిపై ఆధారపడివుంటుంది. యర్ర గొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో గతంలో వైకాపాకు భారీ మెజార్టీ వచ్చింది. 32 వేల ఓట్లు వైసీపీకి రాగా గిద్దలూరులో వైసీపీకి 82 వేల ఓట్లు మెజార్టీ వచ్చింది. అలాంటి గిద్దలూరు, యర్రగొండ పాలెంలో ఈసారి తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసే అవకాశం ఉన్నట్లు ప్రస్తుతం వాతావరణం కన్పిస్తుంది. మార్కాపురం నియోజకవర్గం మాత్రం నువ్వా నేనా అన్నట్లు వైసీపీ, టీడీపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రస్తుతానికి అన్నా రాంబాబుకే కొంత మెజార్టీ ఎడ్జ్ ఉన్నట్లు ప్రస్తుతం కన్పించినా మిగిలిన ఐదు రోజుల్లో పరిస్థితులు ఎలా మారుతాయో అంతుపట్టడం లేదు. కనిగిరి నియోజకవర్గం గతంలో వైకాపాకు తిరుగులేని మెజార్టీతో పట్టం కట్టింది. అలాంటి కనిగిరి నియోజకవర్గం నేడు పూర్తిగా టీడీపీ వైపు మళ్లింది. పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ కేవలం ప్రచారానికే పరిమితం అయ్యారు. వైకాపాలో ఉన్న ముఖ్యనేతలందరూ టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉగ్ర తన అనుభవాన్ని రంగరించి ఈ ఎన్నికలను పూర్తిగా తనవైపు మలుచుకోవడంలో సక్సెస్ అయ్యారు. కనిగిరిలో దాదాపు 30 వేల పై చిలుకు మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ప్రస్తుతం కన్పిస్తున్నాయి. వైసీపీ అభ్యర్థి ప్రస్తుతానికి చేతులెత్తేశారన్న ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతానికి పశ్చిమ ప్రాంతంలోని ఐదు నియోజక వర్గాలు గతంతో పోల్చుకుంటే తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇక తీర ప్రాంతంలోని కొండేపి, ఒంగోలు, సంతనూతల పాడు నియోజకవర్గాల్లో సంతనూతలపాడు తెలుగుదేశంకి అనుకూలంగా ఉంది. అక్కడ పోటీ చేస్తున్న బీఎన్ విజయ్‌కుమార్ తనదైన శైలిలో నియోజకవర్గంలో వైకాపా నాయకులను టీడీపీలోకి మలుచుకోవడం దగ్గర నుంచి వైకాపాను పూర్తిగా దెబ్బతీసే విధంగా ఎన్నికలు ఎత్తుగడల్లో విజయం సాధించారు. ఆ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం లాంచనమే అన్న ప్రచారం జరుగుతుంది. కొండేపిలో తెలుగుదేశం పార్టీకి ఆదిమూలపు సురేష్ గట్టి పోటీనే ఇస్తున్నారు. అక్కడ ఇరువురు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.

ఒంగోలులో ఎన్నికల నోటిఫికేషన్ ముందు వరకు పూర్తి ఆధిపత్యం తెలుగుదేశం ప్రదర్శించింది. నోటిఫికేషన్ అనంతరం పరిస్థితులు భిన్నంగా మారాయి. ఈ నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి బాలినేని, టీడీపీ అభ్యర్థి జనార్ధన్ ఇరువురు బల ప్రదర్శన చేస్తున్నారు. కొద్దో గొప్పో తెలుగుదేశం పార్టీ వైపే ప్రస్తుతానికి విజయ అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంలో వైకాపా ఒక అడుగు ముందుకేసింది. ఇప్పటికే నియోజకవర్గంలో ఒక ఓటుకు రూ.3 వేల చొప్పున పంపిణీ బాలినేని శ్రీనివాసరెడ్డి చేపట్టారు. దాదాపు 80 శాతం మందికి డబ్బులు పంపిణీ చేశారు. టీడీపీ అభ్యర్థి దామచర్ల ఓటుకు రూ.2వేలు పంపిణీ చేస్తున్నారు. దీంతో ఓటర్లు డబ్బుకు ఆశపడటంలో సందేహం లేదు. అందుకేనేమో 2వేలు ఇస్తున్న జనార్ధన్ పట్ల పెదవి విరుస్తున్నారు. అయితే డబ్బు తీసుకొని ఓటు వేస్తారా అభ్యర్థి బలాలను బలహీనతలను బట్టి ఓటేస్తారన్నది ప్రస్తుతం చర్చ జరుగుతుంది. ప్రస్తుతానికి అభ్యర్థుల విజయాన్ని నిర్ణయించేది గ్రామీణ ఓటర్లే అందుకే అభ్యర్థులందరూ గ్రామీణ ప్రాంతాలపైనే దృష్టి సారించారు.

# దద్దాల, చెవిరెడ్డిలను గెలిపించండి

## ప్రచారంలో దద్దాల కుటుంబ సభ్యులు

**విశాలాంధ్ర-పామూరు :** కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కుటుంబ సభ్యులు పట్టణంలోని కాపు వీధులో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. భారి ర్యాలీతో ఇంటింటా తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మే 13న జరుగు ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గద్వాల నారాయణ యాదవ్ కుటుంబ సభ్యులు తో పాటు వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు చల్లా సుబ్బారావు, పంచాయతీ వార్డు సభ్యులు ఇరి కృష్ణారెడ్డి, యాట రాఘవేంద్ర, పుల్లూరి శివరామిరెడ్డి, ఇరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ అనుచరుడు టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి నియోజకవర్గం సిఎస్పురం మండలం ఎంపీపీ మూడమంచి వెంకటేశ్వర్లు ముఖ్య అనుచరుడు బోయిన జానీ బుధవారం వైసీపీని వీడి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో కనిగిరి అమరావతి మైదానంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉగ్ర తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోయిన జానీ మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అమలు చేసే సంక్షేమ పథకాలు కనిగిరి అభివృద్ధికి ఉగ్ర నరసింహారెడ్డి చేసిన పనులు ప్రణాళికలు చూసి కనిగిరి అభివృద్ధి చెందుతుందని ఆశాభావంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బొయళ్ల నారాయణరెడ్డి, టిడిపి నాయకులు మన్నేపల్లి రవి, మన్నేపల్లి సురేష్, మన్నేపల్లి కార్తీక్, బోయిన మాలకొండయ్య, బోయిన మహేంద్ర, బోయిన రాయుడు, తోట మాలాద్రి, తోట చిన్న, తోట రవి, మన్నేపల్లి మహేంద్ర, జయరాం రెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీలోకి వలసల జోరు

**విశాలాంధ్ర-పామూరు :** మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన 16 కుటుంబాలు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఎన్డీఏ కూటమి కనిగిరి ఎంఎల్ఏ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరగా వారికి పచ్చ కండవలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోలోని కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి ల సైకిల్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక గెలిపించాలని కోరారు.

## గెలిపించండి అభివృద్ధి చేస్తా

### టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

**విశాలాంధ్ర-దర్శి :** మీ బిడ్డగా పోటీ చేస్తున్న గెలిపించండి దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని దర్శి టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. బుధవారం దర్శి మండలం మారెడ్డిపల్లి, చందలూరు, బట్టువారిపల్లి, పులిమివారిపల్లి, చందలూరు ఎస్సి కాలనీ, లింగన్న పల్లి, బసిరెడ్డి పల్లి, బండివేలిగాండ్ల, ఎర్రఓబనపల్లి, లంకోజన పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గత పాలకులు అభివృద్ధిని విస్మరించి పాలన సాగించారని అన్నారు. సాగు తాగునీరు, విద్యా వైద్యానికి పెద్ద పీట వేసి అభివృద్ధి చేస్తానని మే 13వతేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మికి ఓటువేసి గెలిపించాలని అన్నారు. టిడిపి మ్యాని పెస్టోలో పొందుపరచిన పథకాలను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే అమలు చెయ్యడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంగళరావు యాదవ్ పిలుపు

**విశాలాంధ్ర-కనిగిరి :** రాష్ట్రంలో నవరత్న పథకాలతో నవశకం పూరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనకు మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అండగా నిలవాలని కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం కనిగిరి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకుల సమావేశం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయి అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేదవానికి మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఆర్ఎంపి చెంచులు, పెన్నా వెంకటేశ్వర్లు, కంటూ గురవయ్య, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, చింతకుంట్ల కిషోర్, వైయుటిసి జిల్లా అధ్యక్షులు మేకల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ఉగ్ర' గెలుపు కనిగిరికి మలుపు

### మాజీ ఎంపీపీ పువాడి తిరుపతమ్మ

**విశాలాంధ్ర-పామూరు :** ఎన్డీఏ కూటమి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపు కనిగిరికి మలుపని మాజీ ఎంపీపీ పువాడి తిరుపతమ్మ అన్నారు. గత రెండు రోజుల నుండి పువ్వాడి కుటుంబ సభ్యులు వీరభద్రపురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ ఆధ్వర్యంలో మండలములోని వీరభద్రపురం, చిలంకూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి మహిళ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో మేలు చేరుతుందని, యువతకు ఉద్యోగం దొరికేవరకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000 రూపాయలకు పెంచి అధికారంలోకి వచ్చిన వెంటనే 7000 రూపాయలు మొదటి నెలలో ఇవ్వడం, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయుటకు సిద్ధంగా ఉన్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), పువ్వాడి రామారావు ఇతరులు పాల్గొన్నారు.

## ముత్తుములను గెలిపించండి..తనయుడి ప్రచారం

**విశాలాంధ్ర-కొమరోలు :** మండలంలోని తాటిచర్ల గ్రామంలో గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దివ్యేష్ రెడ్డి బుధవారం ఉదయం తాటిచర్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

### వైసీపీ అభ్యర్థి శివప్రసాదరెడ్డి

**విశాలాంధ్ర-దర్శి :** ప్రజాసంక్షేమమే బూచేపల్లి కుటుంబ లక్ష్యం అని దర్శి వైసీపీ అభ్యర్థి డాక్టర్ బుచేపల్లి శివ ప్రసాదరెడ్డి అన్నారు. బుధవారం దర్శి నగరపంచాయితీ పరిధిలోని ఎదురువారి వీధి, సందువారిపాలెం, ఎస్సి కాలనీలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం శివప్రసాదరెడ్డికి అడుగడుగునా స్వాగతం పలుకుతూ అయన వేంట నడిచారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేద వాడికి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ఏ ముఖ్యమంత్రి పనితీరును చూసి ఓటువేసి గెలిపించాలని ప్రజలు వద్దకు వేళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలవపురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏయుఈఈటీ ఫలితాలలో సత్తా చాటిన 'శ్రీ ప్రతిభ'

**విశాలాంధ్ర- ఒంగోలు :** ఆంధ్ర యూనివర్సిటీ బీటెక్ అడ్మిషన్లు కొరకు నిర్వహించే ఏయుఈఈటీ 2024 ఫలితాలలో 'శ్రీ ప్రతిభ' విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. కళ్ళకుంట పూజిత 15వ ర్యాంకు, అనేకళ్ల నిఖిత 18వ ర్యాంకు, ఘటననేని మోహిత సాయి 24వ ర్యాంకు, దాసరి మమత 65వ ర్యాంకు, కుమ్మర గంగోత్రి 98 వ ర్యాంకు,కంచర్ల వర్షిత 119 ర్యాంకు, కసుకుర్తి ప్రణతి 122వ ర్యాంకు, ఆకుల పావని 124వ ర్యాంకులు సాధించారు. 500 లోపు ర్యాంకులను 14 మంది, 1000 లోపు ర్యాంకులను 25 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థి విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.


**FORMAT C - 1**

**(For candidates to publish in Newspapers, TV)**

Details about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP (civil) no 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : POTTI VENKATA SUBBARAO
12-2-140 SANTHI CLINIC BAZAR
MARKAPUR TOWN AND MANDAL - 523316
PRAKASAM DIST , ANDHRA PRADESH

Name of political party : Independent Candidate

Name of Election : Andhra Pradesh Legislative Assembly General Election 2024

Name of constituency : 111- MARKAPURAM ASSEMBLY CONSTITUTION

I **POTTI VENKATA SUBBARAO,** a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents:.

(A) Pending criminal cases

| Sl. No | Name of Court | Case No. and Dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Markapur Court | CC No 236/2019, | UNDER INVESTIGATION | U/S 188,341,353, R/W 34 |
| 2 | CMM Court, VIJAYAWADA | CC No 578/2019, | UNDER INVESTIGATION | U/S 341,143,353,188, R/W 149 |
| 3 | JR. Civil Court, Vijayawada | CC No 176/2019, | UNDER INVESTIGATION | U/S 353,341,290,188 |

(B) Details about case of conviction for criminal offences

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence(s) punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| NIL AND HENCE NOT APPLICABLE | | | |

POTTI VENKATA SUBBARAO
111- MARKAPURAM ASSEMBLY CONSTITUTION

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించండి

దద్దాల మంజు భార్గవి

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు :** కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి బుధవారం హెచ్ఎంపాడు మండల పరిధిలోని వేములపాడు, మహమ్మదాపురం, తిమ్మారెడ్డిపల్లి, పంచాయతీలలో మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంజు భార్గవి ఈవీఎం నమో నపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం కొనసాగించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. నా భర్త కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులు రెడ్డి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,గాయం ఈశ్వరమ్మ,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,గాయం రామకృష్ణారెడ్డి, కనిగిరి ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు వాణిజ్య జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## కాపు సోదరుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తా

ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**విశాలాంధ్ర-కనిగిరి :** కాపు సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులు డాక్టర్ ఆర్ రామయ్యనాయుడు అధ్యక్షతన కాపునాడు సమావేశం జరిగింది. ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్యాగం వల్ల ఎన్డీఏ కూటమి ఏర్పడిందని, రాజకీయాల్లో ఉండవలసిన మంచి వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అభివర్ణించారు. డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు మాట్లాడుతూ కాపులందరూ ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అండగా నిలబడి అత్యధిక మెజారిటీతో గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, జనసేన కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, కాపు నేతలు వాకా సత్యనారాయణ, మద్దిశెట్టి రవీంద్ర,పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఈవీఎంపై అవగాహన



**విశాలాంధ్ర-దొనకొండ:** మండలంలోని వల్లభనేనిపల్లిలో వైసీపీ నాయకులు కాలూరి అజయ్ రమణ, గుమ్మా ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం బుధవారం చేపట్టారు. వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తిరిగి ఓట్లరకు వివరిస్తూ ఈవీయంలు ఏ విధంగా వినియోగించాలో అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకులు కాలూరి అజయ్ రమణ, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్, బాలక్రిష్ణ, శ్రీను, చిన్నముసలయ్య, నాగార్జున, నాగరాజు, యోబు, తిమోతి, రాజేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రజల్ని ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదు

డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

**విశాలాంధ్ర-టంగుటూరు :** రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే హక్కు వైసిపికి గాని జగన్ మోహన్ రెడ్డికి గాని లేదని ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాటాకుల పాలెం, చిన్న కలగుంట్ల, పెదకలగుంట్ల, జాల్లపాలెం, కొయ్యవారిపాలెం, పెట్లూరు, చవటపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి రెండవ రోజు ప్రచారం నిర్వహించారు. స్వామి మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేయడానికి అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యారని స్వామి ఆరోపించారు. సంపూర్ణ మద్యపానం నిషేధం చేశాకే ప్రజలను ఓట్లు అడుగుతామని చెప్పిన వైసీపీ నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల మధ్యకు వస్తున్నారని స్వామి నిలదీశారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం, రైల్వే జోన్, వెనకబడిన జిల్లాల నిధులు రాబట్టడంలో జగన్మోహన్ రెడ్డి వైఫల్యం చెందారని స్వామి అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి నీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వామి కోరారు.

## వైసీపీలోకి కొనసాగుతున్న చేరికలు

**విశాలాంధ్ర-దొనకొండ:** ఎన్నికల తేది చేరువ అవుతున్నప్పటికీ వైసీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. మండలంలోని దేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 10 యాదవ కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలో బుధవారం చేరారు. మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. తాము ఎల్లవేళలా అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తామంటూ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నూనె రవికుమార్, గుమ్మా వెంకటేశ్వర్లు, డి.చెంచిరెడ్డి, నాగరాజు, కోటిరెడ్డి తదితరులున్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించండి

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు :** మండల పరిధిలోని హనుమంతాపురం పంచాయతి నందు ఎస్సీపాలెం, నారాయపల్లి గ్రామాలలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి వారి దంపతులు రజినిలు కలసి ఇంటింటికి తిరుగుతూ ఈవీఎం నమూనాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం కొనసాగించారు. తిరుపతిరెడ్డి, రజినిలు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సైకిల్ గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అలానే రానున్న ఎన్నికల్లో మరిన్ని సంక్షేమ పథకాలు కావాలంటే నారా చంద్రబాబునాయిడు ముఖ్యమంత్రి కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతాపురం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పాల్‌టెక్నిక్ ప్రవేశ పరీక్షలో విద్యార్థిని ప్రతిభ

**విశాలాంధ్ర- నాగులుప్పలపాడు :** పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది. మండలంలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసిన కందుకూరి సముశ్రీ రాష్ట్ర స్థాయిలో 248వ ర్యాంకును సాధించారు. ప్రత్యేకంగా ఎలాంటి శిక్షణ లేనప్పటికీ, ఇంటి వద్దే చదువుకొని ఈ ర్యాంకు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థినిని హెచ్ఎం బి.శివరాంప్రసాద్ అభినందించారు. ఇటీవలి పదోతరగతి పరీక్షల్లోనూ 587 మార్కులు సాధించి అటు పాఠశాలకు ఇటు గ్రామానికి గుర్తింపు తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు, మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు.

## సంక్షేమ పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైయస్సార్ సీపీకి శ్రీరామరక్ష అని దర్శి నియోజకవర్గ వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని వేంపాడు ముండ్లమూరు గ్రామాలలో బుధవారం రాత్రి మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరగా గ్రామస్తులు హారతులు పడుతూ, పూలు చల్లుతూ భార్య ఊరేగింపుతో గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికారు. రైతుల అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఇన్పుట్ సబ్సిడీ అందజేసి పంటల బీమా పథకంతో రైతుల ను ఆదుకోవడం జరిగింది అన్నారు. కనివిని ఎరుగని రీతిలో ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా రైతు భరోసా అందించి సకాలంలో పంట రుణాల తో ఆదుకోవడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్తు చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో తమ పిల్లలు బాగుండాలని కోరుకుంటారని, జగన్ కూడా రాష్ట్రంలో పేద పిల్లలందరూ తమ సొంత కుటుంబముల భావించి వారందరికీ ఇంగ్లీష్ మీడియం చదువులు అందిస్తున్నారని చెప్పారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే దేశాభివృద్ధి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుధాకర్‌రెడ్డి

**విశాలాంధ్ర-తర్లుపాడు :** భారతదేశం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఈ నెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించడం చారిత్ర కావసరమని ఒంగోలు పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి ఈదా సుధాకరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తర్లుపాడు, తుమ్మలచెరువు, కలుజువ్వలపాడు గ్రామాలలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.కె బడే సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథంలో రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అన్ని విధాల మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, మార్కాపురం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్, సిపిఎం పార్టీ నాయకుడు గుమ్మ బాల నాగయ్య, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**- మాజీ మంత్రి మారెప్ప**

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి మారెప్ప తెలిపారు. బాపట్ల కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబుతో బుధవారం ఆయన కలిసి జిల్లాలో పరిస్థితి సమీక్షించారు. ఈ సందర్భంగా మారెప్ప మాట్లాడుతూ దాదాపు 35 సంవత్సరాల నుండి ఒకే పార్టీని నమ్ముకొని పార్టీ కోసం అనునిత్యం కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన వారిలో ఒకరిగా నిలిచిపోయిన వ్యక్తి గంటా అంజిబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థ రాజకీయ నాయకులలో గొప్ప పేరున్న వ్యక్తి గంటా అంజిబాబు అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గత పది సంవత్సరాల నుండి టీడీపీ,వైసీపీ పార్టీల నాయకులు వారి స్వలాభాల కోసం తప్ప ప్రజా పరిపాలన చేసిన నాయకుడు ఒక్కరైనా లేరన్నారు. దేశం పూర్తిస్థాయిలో అప్పుల్లో పడటానికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన కారణం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబుకు నియోజకవర్గ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి బాపట్లను క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం గత 28 సంవత్సరాలు నుండి ఉమ్మడి జిల్లాలలో వేల కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజా రంజకమైన పాలన అందించడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో రాష్ట్రం అభివృద్ధి కాలేదన్నారు. బాపట్లను అభివృద్ధి పథంలో మనం రాబోయే రోజుల్లో నడిపించుకోవాలన్నారు. మహిళలకు,( ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని వివరిస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. రాష్ట్రంలో తెలుగుదేశం,వైసీపీ ప్రభుత్వాలను దాదాపు ఐదు ఏళ్ళుగా మనం చూస్తూనే ఉన్నామని వారి స్వలాభం కోసం తప్ప ప్రజల కోసం వారి పరిపాలన ఉందా అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కడానికి మాత్రమే పరిమితమయ్యాడన్నారు. క్షేత్రస్థాయిల నిజంగా పథకాలు కూడా ఏ ఒక్క మహిళకి అందలేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయి రాష్ట్రాన్ని దోపిడికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఉన్నా ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా బాబు రావు,పట్టణ అధ్యక్షుడు రాజా, శంకర్ రెడ్డి,ఎస్వీఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని ఓడించి రాష్ట్రాన్ని రక్షించుకుందాం

**- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**

విశాలాంధ్ర - కొరిశపాడు : వచ్చే ఎన్నికలలో వైసీపీని ఓడించి రాష్ట్రాన్ని రక్షించుకుందామని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం కొరిశపాడు మండలంలోని రాచపూడి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ అరాచక ప్రభుత్వ 5 సంవత్సరాల కాలంలో ఎవరి జీవితాల్లో మార్పు రాలేదని అందరూ తీవ్రంగా నష్టపోయారన్నారు. ఊరు వాడ ఏకమై మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలపాలన్నారు. జగన్ రెడ్డి రాతియుగం పోయి తెలుగుదేశం,బీజెపి,జనసేన స్వర్ణయుగం తెలుగుజాతికి రావాలని,జగన్ రెడ్డి ఒక్క చాన్స్ నమ్మి ఒకసారి రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాలని మనం వేసే ఒక్క ఓటు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకి బాటలు వేస్తుంది,అప్పులు చేసి సంక్షేమం చేసే నాయకుడు కాదు,సంపద సృష్టించి మన కాళ్ళ మీద మనం నిలబడి సంపాదించుకునే విధంగా బంగారు బాట వేసే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్‌క్రాస్ ప్రపంచ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : విశ్వవ్యాప్తమైన రెడ్‌క్రాస్ సూత్రాలను మానవత, నిష్పక్షికత, తటస్థత, స్వతంత్రత, స్వచ్ఛంద సేవ, ఐక్యత,విశ్వజనీనతలు రెడ్ క్రాస్ ప్రధానమైన ఏడు సూత్రాలని డాక్టర్ వీర రాఘవయ్య తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచిలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్యలు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణాజిల్లా నాగాయలంక మండలం భావదేవరపల్లి గ్రామానికి చెందిన పి.మహేష్ బాబు అనే తలసీమియా వ్యాధి తో భాధపడుతున్న వ్యక్తికి బట్టలు,డ్రై ఫ్రూట్స్‌లతో కూడిన కిట్టును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మోపిదేవి వెంకటేశ్వరరావు,గురు ప్రసాద్,ధూళిపాళ్ల వాసు,అడుసు మల్లీ ప్రభాకర్ రావు,నయ్యద్ కరిముల్లా,సత్య ప్రసాద్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**- ఆంజనేయ ప్రసాద్**

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఏపీ దళిత మహాసభ బాపట్ల, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు పలతోటి ఆంజనేయ ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని నాగుల పాలెంలో దైవసేవకులు, సంఘం ప్రతినిధులతో టీడీపీకి మద్దతు తెలుపుతూ మహాసభ నియోజకవర్గ అధ్యక్షులు బద్దెపూడి షడక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పలతోటి మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే ముస్లింల రిజర్వేషన్లు రద్దుచేస్తారని, క్రైస్తవుల చర్చిలను కూల దోస్తారని వైసీపీ ప్రభుత్వం అపోహలు సృష్టిస్తున్నారని, వారి ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేగా ఏలూరి గెలుపునకు కృషి చేయాలని కోరారు.

సమావేశంలో మ హాసభ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ బుజ్జి (కారంచేడు), మొలతోటి జయప్ర కాష్(చిన గంజాం), దైవసేవకుల సంఘం అధ్యక్షులు జూపూడి మార్కు, తదితరులు ఉన్నారు.

## అరాచక ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం ఉందని, దానిని గద్దెదించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజలకు పిలుపు ఇచ్చారు. బుధవారం మండలంలోని ఉప్పుటూరు, పర్చూరులోని నెహ్రూ నగర్, అద్దంకిమాన్యం, లక్ష్మీపురం, నూతలపాడు, చెరుకూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏలూరి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో పోలవరం, అమరావతి రాజధాని అభివృద్ధి చెందాయని, దుర్మార్గపు పాలనతో రాష్ట్రంలో సమస్యలు తాండవిస్తున్నాయని, అభివృద్ధి శూన్యమని, కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని ఏలూరి కోరారు. వారితో పాటు టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమిని ఆదరించాలి

**- మద్దులూరి మాల కొండయ్య**

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమిని అధికారంలోకి తీసు కుని రావాలని చీరాల నియో జక వర్గ తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూ రి మాల కొండయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి నుండి హైస్కూల్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను,బీసీ డిక్లరేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను వివరించారు. ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న యానాదికాలనీలో హీరో నిఖిల్ సిద్ధార్థ్,యువనాయకులు ఎం.గౌరీ అమర్‌నాథ్‌లు ఎన్నికల శంఖారావం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడివారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం వచ్చిన వెంటనే,పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పిట్టు వారిపాలెం గ్రామంలో యువ నాయకురాలు శివనారాయణి దేవి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా,భాజపా, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు, మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర సాధనతోనే విజయం

విశాలాంధ్ర - చీరాల : నిరంతర సాధనతో వ్యక్తులు విజయతీరాలకు చేరవచ్చని,అనునిత్యం తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అన్నారు. సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించి మెయిన్స్‌కు అర్హత పొందిన అభ్యర్థులకు మెయిన్స్ శిక్షణ తరగతులలోఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పంపిన ఆంధ్రప్రదేశ్ సామాజిక సాంస్కృతిక చరిత్ర (విజ్ఞాన సర్వస్వం) ఏపిపిఎస్ సి (గ్రూప్ - 2, గ్రూప్ -1ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని శిక్షణార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎఫ్‌ఏసి ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ నిరంతర శ్రమ పట్టుదల తాము అనుకున్న విజయ తీరాలకు చేరుస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కళాశాలలో శిక్షణ పొందుతున్న వారిలో కొంతమంది అయినా ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడాలని ఆకాంక్షించారు.

ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం సేవ దృక్పథంతోనే తాము ఈ కార్యక్రమాన్ని గతంలోనూ ఇప్పుడు నిర్వహించడం జరుగుతుందని ఉద్యోగులుగా స్థిరపడిన తర్వాత మీ వంతుగా ఈ కళాశాలలకు మీకు చేతనైన సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ రావు,రమేష్ బాబు,జి. మంజుల,పార్వతి,సుమ, ఎన్.బాబురావు,చిన్న పాపా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

### - కలెక్టర్ పి.రంజిత్ బాషా

**విశాలాంధ్ర - బాపట్ల :** సార్వత్రిక ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అధికారులంతా సంసిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.ఎన్నికల నిర్వహణపై వివిధ విభాగాల నోడల్ అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు.ఎన్నికలు సమీపిస్తున్నందున ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి టీంలు మరింత పటిష్టంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.ఎస్.ఎస్.టి టీంలు తనిఖీ చేసే ప్రాంతాలను ఎప్పటికప్పుడు మార్చాలని ఆయన ఆదేశించారు.ముఖ్యంగా నగదు, మద్యం, ఆభరణాలు వంటి బహుమతులు,ఇతర వస్తువులను పంపిణీ చేయడాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు.ఓటరు గుర్తింపు కార్డులన్నీ ఓటరు చిరునామాలకు పంపామన్నారు.పోలింగ్ సిబ్బందికి అన్ని రకాల శిక్షణలు పూర్తయ్యాయన్నారు.12వ తేది ఉదయాన్నే ఆయా నియోజకవర్గాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలన్నారు.పోలింగ్ సిబ్బంది,సూక్ష్మ పరిశీలకులు కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు.పోలింగ్ యంత్రాలు,సామగ్రి తరలించడానికి ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసుకోవాలన్నారు.ఎన్నికల సామగ్రి ప్రతి పోలింగ్ కేంద్రానికి నూరుశాతం అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధికారులు పర్యవేక్షించాలన్నారు.సెక్టార్ ఆఫీసర్లు, ఎస్.ఎస్.టి టీంలు ప్రయాణించే ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమం చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.పోలింగ్ రోజు వినియోగంలోకి రాని ఈవీఎంలు,రిజర్వ్ ఈవీఎంలను బాపట్ల మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌నకు తరలించాలన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సక్షం వెబ్ సైట్‌లో ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారికి పోలింగ్ రోజున ఇంటి వద్దకు వాహన సౌకర్యం కల్పిస్తామన్నారు.పలు అంశాలపై అధికారులతో ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉగ్రన్న'కే మా మద్దతు

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి నియోజకవర్గం కూటమి టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి బుధవారం చల్లగిరగల పంచాయతీలోని వైసీపీకి చెందిన కీలకనాయకులు తమ మద్దతు ప్రకటించారు.కనిగిరి అభివృద్ధి చేయాలంటే ఉగ్రన్నకే సాధ్యమని అందుకే తామంతా ఆయనకు మద్దతు ప్రకటించామని ఉగ్రన్న గెలుపుకు తామంతా పనిచేస్తామని చల్లగిరగల పంచాయతీ రెడ్డి,బిసి, కాపు, ఎస్సీ, కమ్మ సామాజికవర్గాల నాయకులు తెలిపారు.

## టీడీపీ గెలుపుతోనే ఎస్సీల అభివృద్ధి: విజయ్‌కుమార్

**విశాలాంధ్ర-సంతనూతలపాడు :** టిడిపి గెలుపు ఎస్సీల అభివృద్ధికి మలుపుని టిడిపి అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పేర్నమిట్ట క్రిస్టియన్ పాలెములో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమానికి హాజరై ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లు గురించి వివరించారు, సైకిల్ గుర్తుపై ఓటు వేసి మీ విజయకుమార్ మరియు బాపట్ల పార్లమెంట్ ఎన్‌డిఏ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలనికోరారు, ఈ కార్యక్రమంలో ఈ మాజీ ఎమ్మెల్యే యామిని బాల ఎస్ఎన్ పాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు) టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావు వాశేపల్లి వెంకటేశ్వర రెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు తన్నీరు రామారావుఆట్లూరి బ్రహ్మయ్య తేళ్ల సుధాకర్ తేళ్ల చిన్నబుటి బాలకోటయ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వేగేశన'కు ప్రజలు అడుగడుగున ఆదరణ

**విశాలాంధ్ర - కర్లపాలెం :** టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తన ప్రచారంలో మరింత జోరుని పెంచారు. ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోంది. ప్రజల్లో కూడా అంతే రెట్టించిన ఉత్సాహం కనబడుతోంది. బుధవారం జరిగిన టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారానికి కర్లపాలెం కదిలి వచ్చింది. కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో జరిగిన ప్రచారంలో మహిళ యువత ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎట్రవారి పాలెం, పాతనందయపాలెం, కొత్త నందయపాలెం, నల్లమోతువారిపాలెంలో వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలపై స్పందిస్తూ ఏ ప్రాంతంలో అయితే ప్రచారం కోసం తిరిగే క్రమంలో సమస్యలను గుర్తించారో ఎమ్మెల్యేగా తిరిగొచ్చి ఆ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానన్నారు. వృద్ధులకు నాలుగు వేల రూపాయల ఫెంక్షన్ తో పాటు దివ్యాంగులకు నెలకు ఆరువేల ఫెంక్షన్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా, ఇరవై వేల పెట్టుబడి సాయంతో పాటు నిరుద్యోగ యువత కోసం ఇరవైలక్షల ఉద్యోగాల కల్పన, లేని పక్షంలో మూడువేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించేందుకు టీడీపీ అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకే జనసేన, బీజేపీ, టీడీపీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధించడం నూటికి నూరుశాతం పక్కా అన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మాజీ శాసన సభ్యులు బాచిన చెంచు గరటయ్య, చీరాల గోవర్ధన రెడ్డి, జడ్పీటీసీ వేణుగోపాతల్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **RAMA CHANDRAIAH BANDI** (Old Name), S/o. **Chenna Krishna Reddy Bandi**, Resident of Door No.1-125, Madana Pullala Cheruvu Village, Bestavaripeta Mandal, Prakasam District - 523346, Andhra Pradesh. I have changed my name as **RAMA CHANDRA REDDY BANDI** (New Name) S/o. **Chenna Krishna Reddy Bandi**. Hereafter my name is known as **RAMA CHANDRA REDDY BANDI** (New Name) S/o. Chenna Krishna Reddy Bandi.

**Format C-1**

(For Candidate to publish in newspapers, TV)

**Declaration about criminal cases:**

( As per the Dated 1st May 2024 1st May Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name and Address of Candidate: **Eda Sudhakra Reddy**
S/o Koti Reddy, D.No.. 4-172
Yerajerla Village, Ongole Mandalam,
Prakasam District

Name of the Political Party: **INDIAN NATIONAL CONGRESS PARTY**

(Independent candidate should write "Independent" here)

**Eda Sudhakra Reddy** (Name of Candidate)

a candidate for the above mentioned election, declare for public the following details about my criminal antecedents

Pending Cases

Case No and Stages of Case Section of Acts

| Sl. No | Name of the Court | Case No. Date | Stage of Case | Section of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1 | NIL | FIR No. 250/2020 Dt. 04.10.2020 | Charge Sheet not filed | U/s 188, 269, 285, 290 R/w 34 of I.P.C Violation of Public Order Investigation Officer- ASI- K.V.Nageswara Rao |
| Accoding to Congress Complaint | | | | |
| 1 | NIL | FIR No. 251/2020 Dt. 04.10.2020 | Charge Sheet not filed | U/s 188,IPC Violation of Public Order 269 IPC (COVID) Violation of Covid 285 IPC offence Violation fo 290 IPC Nuacense |

All the offences ard bailable in nature inprison meet for 6 months with fine Rs.1000/-

**For K.V.Nageswara Rao**
**Chiff election Agent**

**Eda Sudhakara Reddy**
**Ongole Parliament Constiturncy-16**

## ఒంగోలులో 87 శాతం పోలింగ్

**- కలెక్టర్ దినేష్‌కుమార్**

విశాలాంధ్ర-ఒంగోలు : పొరుగు జిల్లాలలో ఓటు కలిగి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులలో 87 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. ఇలాంటి వారి కోసం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ నెల 6,7,8 తేదీలలో వారు ఇక్కడ ఓటు వేసేలా అధికారులు అవకాశం కల్పించారు. మొత్తం 2870 మందికి గాను ఈ మూడు రోజులలో 2497 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఈ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పోలైన ఓట్లను గురువారం జిల్లాల వారీగా వేరుపరిచి ఈనెల పదో తేదీన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి తీసుకువెళ్లాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో అధికారులకు ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట పోస్టల్ బ్యాలెట్ల జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు ఏ.ఆర్.ఓ. ఝాన్సీ లక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు డి.క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ), రసూల్ (కాంగ్రెస్), తదితరులు ఉన్నారు.

## ఆదరించండి.. మీకు అండగా ఉంటా

**- కటికల శివభాగ్యారావు**

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రానున్న ఎన్నికల్లో విజల్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని మీకు అండగా సేవ చేస్తానని బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కటికల శివభాగ్యారావు తెలిపారు. బుధవారం పటేల్‌నగర్‌లోని విజిల్ గుర్తు పార్టీ కార్యాలయంలో రక్షణ సైన్యం బాపట్ల డివిజన్ దైవ సేవకుల ఆరాధన కూడిక ఏర్పాటు చేశారు. ఈ కూడికకు రిటైర్డ్ డీఎస్పీ కటికల రవికుమార్ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బాపట్ల డివిజన్ మండల నాయకులు లెఫ్టనెంట్ గేరా థామస్ పాల్గొని మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్రాలలో క్రైస్తవ చర్చిలు,పాస్టర్లు మీద జరుగుతున్న దాడులను ఖండించలేని పరిస్థితుల్లో నేటి ప్రభుత్వాలు ఉన్నాయని తీవ్రంగా ఖండించారు. బాపట్ల నియోజకవర్గంలో సామాజికవర్గాల వారీగా చూస్తే 44000 వేల మంది దళిత క్రైస్తవ ఉన్నారన్నారు. ఓట్లకే పరిమితం చేసి తమ స్వార్థ పూరిత రాజకీయాలకు మన దళిత క్రైస్తవులను వాడుకుంటున్నారన్నారు. కటికల శివభాగ్యారావు నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి పేద,బడుగు,బలహీన వర్గాలు మైనారిటీలు,దళిత క్రైస్తవులకు మేలు చేయాలనే ఉద్దేశంతో తనకు సర్వీసు ఉన్నా కూడా తన అత్యంత ఉన్నతమైన ఐఆర్ఎస్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసినా గొప్ప వ్యక్తి అన్నారు. ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నెలకొల్పి అనేక మంది పేద విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పేద ప్రజలకు సామాజిక ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. సమాజానికి మంచి చేయాలని కోరికతో ఒక పార్టీని స్థాపించి మన కోసం పోరాటం చేయడం హర్షనీయమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి ఉద్యోగం చేసుకుంటూనే నా జాతి బాగుండాలనే సంకల్పంతో నాకు కలిగిన దాని నుంచి సహాయం చేస్తూ వచ్చానన్నారు. నేను మీ వాడిని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ రక్షణకు,నియోజకవర్గ అభివృద్ధికి,పని చేయగలవాడనని దేవుడి మీద ప్రమాణం చేసి మాట ఇస్తున్నా నన్నారు. గత 23 సంవత్సరాలు నుండి సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవలు అందిస్తున్నానన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గ ప్రజలందరికీ అభివృద్ధి ధ్యేయంగా నిస్వార్థ సేవ చేయడానికి నేను మీ అందరి సహకారం ఓటు ద్వారా అందించి విజిల్ గుర్తుకు ఓటు వేయవేయాలని అభ్యర్థిస్తున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ క్లబ్ గవర్నర్ కాగిత వరప్రసాదరావు, బాపట్ల పార్లమెంట్ యూత్ అధ్యక్షులు కటికల మోషే,రక్షణ సైన్యం మండల సెక్రెటరీ మస్యం రమేష్, రక్షణ సైన్యం డివిజనల్ యువకుల కార్యదర్శి ఎం.ఆనందబాబు,రెవరెండ్ పాల్ మనోహర్,రక్షణ సైన్యం సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న చంద్రబాబు

**- కొండెపి వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్**

విశాలాంధ్ర-టంగుటూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొండెపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీలపై పలు ఆసక్తికర విమర్శలు చేశారు. పేదలు సంతోషంగా ఉండటం చంద్రబాబు నాయుడుకు ఇష్టం ఉండదని, పేదల సంక్షేమం అంటే చంద్రబాబుకు కడుపు మంట అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పేదలకు అందే ఫలాలను టీడీపి నాయకులు అడ్డుకున్న తీరుపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో వాలంటీర్లను అవహేళన చేసి మాట్లాడటం, ఆ తర్వాత అదే వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందాల్సిన పింఛన్లను అందకుండా చేసి వాళ్లను ఇబ్బంది పెట్టారని అన్నారు. గతంలో మాదిరి ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ అందుకోవాల్సిన వాళ్ళు చంద్రబాబు అండ్ కో చేసిన నిర్వాకంతో రెండు నెలలు పడిన ఇబ్బంది ప్రజలంతా గమనించారని అన్నారు. మళ్లీ ఇప్పుడు సంక్షేమ పథకాలు అమలై నేరుగా వారి ఖాతాల్లో నగదు చేరకూడదని పేదలపై కక్ష కట్టిన చంద్రబాబు నేరుగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి పథకాల డబ్బులు లబ్ధిదారులకు అందకుండా నిలిపివేసిన సంగతి ప్రజలు గమనించాలన్నారు. పేదల ఉసురు తప్పకుండా టిడిపికి తగులుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందకూడదని, సరైన ఇల్లు ఉండకూడదని, ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని అన్ని రకాలుగా టిడిపి ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. అమరావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాలను కూడా ఇవ్వకుండా అడ్డుకున్న సంగతి గుర్తు చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీకి పేదలు బుద్ధి చెబుతారని వైసీపీ ని అధికారంలోకి తీసుకురావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

## బీసీలను గౌరవించింది సీఎం జగన్మోహన్‌రెడ్డి

**- ఓట్లు వేయించుకుని మోసం చేసింది చంద్రబాబే**

**- కూటమి నాయకుల మాటలు నమ్మి బీసీలు మోసపోవద్దు**

**- బీసీ సంక్షేమ సంఘం జాతీ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య**

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోనికి వచ్చిన వెంటనే బీసీలకు పదవులు ఇచ్చి గౌరవించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. గతంలో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని అభివృద్ధి చేస్తామని చెప్పి గెలిచిన తరువాత బీసీలను బ్యాక్వర్క్ కాస్తా అభివర్ధించిన వ్యక్తి చంద్రబాబు. నాయుడని విమర్శించారు. బుధవారం స్థానిక సెవెన్హాల్స్ హెటల్లో బీసీల ఆత్మీయ సమావేశం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పీఎల్పి యాదవ్ ఆత్మీయ సమావేశం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పీఎల్పి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో తాను అధికారంలోనికి వచ్చిన వెంటనే బీసీలకు ప్రాధాన్యతను ఇచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పిన విధంగా చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు బీసీలకు హామీలుఇచ్చి ఓట్లు దండుకుని మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందని విమర్శించారు. చంద్రబాబునాయుడు ఓటర్లను ఎ మోసం చేయాలే.. ఏ విధంగా మాటలు చెప్పాలే.. ఓట్లు వేయించుకోవాలే.. అని గారడి చేస్తారని. అలాంటి వారిని నమ్మవద్దని కోరారు. మూడు పార్టీల అతుకుల బొంత టీడీపిదని, ఈ ఎన్నికల్లో మీరు ఎలాంటి మాయమాటలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండి, ఈనెల 13న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు. పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మార్కాపురం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్బొన్గా చలిపిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్నారు. . 2024లో రెండవసారి సీఎంగా గెలిచిన తరువాత వెలిగొండకు నీళ్లిచ్చి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించేది ఒక్క సీయం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వెంగళరావు యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు మీర్జా షంషేర్ అలీబేగ్, రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు బేబీ రాణి, జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామిగౌడ్, మున్సిపల్ ఛైర్మన్ సిహెచ్ బాలమురళీకృష్ణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు కొండయ్య, నాగరాజుగౌడ్, పీఎల్పియాదవ్, నాయకులు భూపని కాశయ్య, సిహెచ్ శ్రీనివాసులు, పీవీ కాశయ్య, డి చిన్నమస్తాన్, డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్‌ను కలిసిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐ.పి.ఎస్. అధికారులు బుధవారం కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలను ప్రకాశం భవనంలో కలిశారు. ఎన్నికల సమయంలో విధుల నిర్వహణపై ఈ సందర్భంగా ట్రైనీ ఐ.పి.ఎస్.లకు వారు పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర విషయాలపై కలెక్టరేట్ నుంచి పర్యవేక్షించేలా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ట్రైనీ ఐ.పి.ఎస్.లు సందర్శించారు.

## వైసీపీలో చేరిన 40 కుటుంబాలు

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిని వీడి వైసీపీలోకి చేరుతున్నారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు,కాశిరెడ్డి కాలనీకి చెందిన 40కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి మున్సిపల్ చైర్మన్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు చింతం శీను, దాసరి మురళి, పిచ్చిరెడ్డి, కంటూ గురవయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్ధవీడు మండలం పాపినేని పల్లె గ్రామానికి చెందిన మీనిగే శేషయ్య, భూపని రామయ్య, మండ్ల మల్లిఖార్జున, తదితరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో పాపినేనిపల్లె పంచాయతీలో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చినందుకు కృషి చేస్తామన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులను సన్నద్ధంగా ఉండాలని ఎస్పీ వకుల్‌జిందాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ ,ఎన్నికల జరిగి కౌంటింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున అధికారులు సిబ్బంది అందరూ శక్తివంచన లేకుండా విధులు నిర్వహించాలని,వారికి కేటాయించిన కేంద్ర సాయుధ బలగాలని ఉపయోగించుకుంటూ సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉందని భావిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, పాతనేరస్తులు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉన్న వారికి మరోసారి కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోకి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ప్రవేశించి అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉంటుందని నిత్యం లాడ్జీలు, హోటళ్లలో తనిఖీ చేయాలని సరైన కారణం లేకుండా ఉండే వారి మీద తగిన చర్య తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల ముందు రోజు నుంచి పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన బ్యారికేటింగ్ ఏర్పాటు చేసుకోవాలని,సున్నపు లైనులు వేయించాలని తెలిపారు.ఎన్నికలు జరిగే సమయంలో స్థానిక పోలీస్ అధికారే స్ట్రైకింగ్ ఫోర్స్ ఇన్‌ఛార్జిగా ఉంటారని మిగిలిన అధికారులతో,మిగిలిన టీమ్‌లతో కూడా సమన్వయంతో అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలాగా తిరగాలని సూచించారు. ఓటింగ్ సమయంలో పోలింగ్ బూత్ వద్ద కానీ పరిసర ప్రాంతాల్లో గాని జనాలు గుంపులుగా ఏర్పడకుండా చూడాలని,ఎవరైనా పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెడితే వారిపై సెక్షన్ 131 ఆఫ్ ఆర్.పీ యాక్ట్ కింద కేసు నమోదు చేసుకొని అదుపులోకి తీసుకోవాలన్నారు.పోలింగ్ జరుగుతున్న సమయంలో చుట్టుపక్కల ఉన్న నివాస స్థలాలలో కొత్త వ్యక్తులు ప్రవేశించకుండా ముందుగానే వారికి తెలియజేయాలన్నారు. .పోలింగ్ జరుగుతున్న సమయంలో ప్రతి అధికారి నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఎవరైనా పోలింగ్ ప్రక్రియను ఆటంకపరచటానికి ప్రయత్నిస్తే వారి పట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని,పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం బాక్స్‌లు స్ట్రాంగ్ రూమ్‌కు చేరేవరకు ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ము గించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్న పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని మేదరమెట్ల ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర మంగళవారం స్థానిక సీపీఐ,కార్మిక సంఘ నాయకులు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేపట్టారు. దేశంలో అత్యంత ధనికులకు సంపదను దోచిపెడుతూ భారతదేశాన్ని తిరుగమనంలోకి నెట్టివేసిన మోడీ సర్కారును గద్దె దించేందుకు ప్రజలంతా ఏకమై ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా మతోన్మాద శక్తులను ఎదుర్కొనే విధంగా ఇండియా కూటమి అభ్యర్థులకు అండగా నిలిచి వాళ్లను గెలిపించుకోవాలని సింగరకొండ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ,టీడీపీ,జనసేన మూడు పార్టీలు కూడా ఇప్పుడు ప్రజల అభివృద్ధి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినందుకు 20 సంవత్సరాల వెనుకబడుతున్నాని రాష్ట్ర ప్రజలు చూశారనడంలో సందేహం లేదన్నారు. ప్రజాస్వామ్య లౌకిక వాదులంతా ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రేగుల రవికుమార్, వెంకటరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సంతమాగులూరులో ఉరుసు మహోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని కొమ్మలపాడులో వెంచేసి ఉన్న హజరత్ ఖాదర్ మస్తాన్ ఔలియా 121వ ఉరుసు మహోత్సవం సందర్భంగా బుధవారం పీఠాధిపతి ముర్షద్ తాజుద్దీన్ బాబా ఆలియా ఖాదరి ఇంటి వద్దనుండి అంగరంగ వైభవంగా మేళతాళాలతో గుర్రం మీద గంధము ఊరేగింపుగా గ్రామంలో తిరిగి దర్గా వద్దకు వచ్చింది.బుధవారం సాయంత్రం భక్తులు దర్గాలో దీపారాధన చేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి,తమ కోరికలు నెరవేర్చాలని వేడుకొని గంధము తీసుకొని వెళతారు. ధర్మకర్త షేక్ అబ్దుల్ సత్తార్,గ్రామస్తులుపాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థిని గెలిపించాలి : కరణం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను,పార్లమెంట్ సభ్యునిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి కోరారు.ఎన్.ఆర్.అండ్.పీ.ఎం హైస్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు. హైస్కూల్ ఆవరణలో పార్కు డెవలప్‌మెంట్,మహిళల కోసం ప్రత్యేక వ్యాయామశాలలను ఏర్పాటు చేశామన్నారు.భవిష్యత్తులో అభివృద్ధి కొనసాగాలన్నా, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్నా వైకాపా ప్రభుత్వం రావాలన్నారు.మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు,కొండ్రు బాబ్జి,బొనిగల జై సన్ బాబు,చీమకుర్తి బాలకృష్ణ,గుంటూరు మాధవరావు, కాసాని రాము,కోడూరి ప్రసాద్ రెడ్డి,గోలి గిరిధర్,గోలి గంగాధర్,వల్లెపు శ్రీనివాసరావు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని సాగనంపేందుకు ప్రజలంతా సిద్ధం

### - ఎమ్మెల్సీ అనురాధ

విశాలాంధ్ర - చీరాల : వైసీపీని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధమని ఓటమి పాలయ్యాక జగన్మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డి,భారతి రెడ్డిలు దేశం వదిలి పారిపోతారని జగన్ సొంత చెల్లి షర్మిలారెడ్డి చెబుతున్నారని తెదెపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. బుధవారం చీరాల టీడీపీ కార్యాలయంలో పంచుమర్తి అనురాధ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినాష్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,భారతీరెడ్డిల పాస్‌పోర్టులను అధికారులు సీజ్ చేయాలన్నారు.ప్రజలు ఓట్లు వేయకపోతే గొడ్డలితో నరకాలని భారతీ రెడ్డి చెప్పిందని స్వయాన జగన్ చెల్లెలు షర్మిళ చెబుతున్నారని,వైకాపా మంత్రులు,ఎమ్మెల్యేలను వారి కుటుంబసభ్యులే ఛీ కొడుతున్నారన్నారు. వైఎస్ ఆర్‌సీపీకి ఓటు వెయ్యొద్దని జగన్ సొంత చెల్లెళ్ళు షర్మిలా రెడ్డి, సునీతలు బహిరంగంగానే చెబుతున్నారని ఈ విషయం ప్రజలు గమనించాలన్నారు. దేశంలో ఉంటే వైఎస్ఆర్‌సీపీ తరపున ఎన్నికల్లో ప్రచారం చేయాల్సి రావచ్చని జగన్మోహన్ రెడ్డి కన్నతల్లి విజయమ్మ సైతం అమెరికా పారిపోయిందన్నారు.చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీసీ కెమెరాల ప్రాజెక్టును కూడా తాకట్టుపెట్టి 532 కోట్లు జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని,ఇంతకన్నా దౌర్భాగ్యం ఏమన్నా ఉందా అని మండిపడ్డారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులను దోచుకునేందుకు జగన్ మరో ఎత్తుగడ వేశాడని,రానున్న ఎన్నికలలో ప్రజల మద్దతుతో 161 సీట్లుతో ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు.

## బల్లికురవ ఎస్సైపై వేటు

విశాలాంధ్ర - బాపట్ల : పలు ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణ అనంతరం అద్దంకి నియోజకవర్గం బల్లికురవ ఎస్సై నాగశివారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వులు జారీ చేశారు. బల్లికురవలో వృద్ధుడిని కొట్టి గాయపరిచాడని ఆరోపణలు రావటంతో వీఆర్‌కు పిలిచి విచారణ చేపట్టారు. దీంతోపాటు ఇటీవల పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నామినేషన్ కార్యక్రమంలో విధులు నిర్వహణకు వెళ్లిన ఎస్సై నాగశివారెడ్డి టీడీపీ నాయకులను దుర్భషలాడాటంటూ ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా ఎస్పీ వకుల్‌జిందాల్‌కు ఫిర్యాదు చేశాడు. ఎస్పీ విచారణ అనంతరం సస్పెండ్ చేశారు.

## ఓటర్లను ప్రలోభ పెడితే కఠిన చర్యలు

### -ఎస్సై అంజనేయులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లోని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిన ప్రలోభవ పెట్టిన అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై వి. ఆంజనేయులు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రూపొందించిన ఓటరు చైతన్య ప్రచారోద్యమ కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ ఓటర్లను ఎవరైనా బెదిరించిన, పలానా గుర్తుకు ఓటు వేయాలని బెదిరించిన, దౌర్జన్యం చేసే అట్టివారిని గుర్తించి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఈదర, భీమవరం ,ముండ్ల మూరు, గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిబిఆర్సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరి ఓటు ఓటు వారు స్వేచ్ఛగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి బి ఆర్సి ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకటరావు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

### -ఎమ్మెల్యే అభ్యర్థి గొర్ల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఒక్క అవకాశం ఇవ్వండి నియోజక వర్గ అభివృద్ధి చేస్తానని సమాజ్‌వాది పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్ల శ్రీనివాసరావు కోరారు.బుధవారం పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ రోడ్డు,కూరగాయల మార్కెట్,న్యూ షరాఫ్ బజార్ ప్రాంతాల్లో సమాజ్‌వాది పార్టీ నాయకులతో కలిసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు సమాజవాది పార్టీ గుర్తు సైకిల్ పంపుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.తాము అధికారంలోకి వేస్తే జిల్లాను ప్రగతిపథంలో అభివృద్ధి చేస్తానన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ అగ్రవర్ణ కులాలలో ఉన్న పేదలందరికి సమానంగా పంపిణీ జరిగేలాగున కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులు అందరిని ఉద్యోగస్తులుగా చేయటమే ధ్యేయమన్నారు. నియోజకవర్గంలో సాగు నీరు తాగునీరుకి సమస్య లేకుండా ప్రజలంద రికీ అందించటం సంకల్పమన్నారు.బాపట్లలో ఎమర్జెన్సీ మెడికల్ సదుపాయాలు 24 గంటలు మెరుగైన రీతిలో అందుబాటులో ఉండే విధంగా చేసి బాపట్ల సముద్ర తీరా ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి బాపట్ల ప్రజలకు ఉపాధి అవకాశం కల్పిస్తామన్నారు. సమాజ్‌వాదీ పార్టీ తరపున బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు సైకిల్ పంపు గుర్తు మీద మీ అమూల్యమైన ఓటును వేసి సమాజవాది పార్టీ అభ్యర్థి నైన నన్ను అఖండ మెజార్టీతో ఆశీర్వరించి గెలిపించాలని కోరారు.